ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజా ప్రతినిధి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :301 మంగళవారం ఆగష్టు 25 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# విచ్చలవిడిగా డాక్యుమెంట్ రైటర్ల రూల్స్
# సంగారెడ్డి జిల్లా సదాశివపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

●ఆమ్యామ్యాల మత్తులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ?

●సంగారెడ్డి జిల్లా సదాశివపేట సబ్ రిజిస్ట్రార్ కు అండదండలు పుష్కలంగా మెండుగా ఉన్నాయి ?

●విచ్చలవిడిగా డాక్యుమెంట్ రైటర్ల రూల్స్..!

●సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో దస్తావేజుల లేఖరి షాపుల నిర్వహణ...!

●ఒక్కొక్క రిజిస్ట్రేషన్ కు 50,000 యాభై వేల రూపాయల నుండి 10,0000 లక్ష రూపాయల పైగా అక్రమ వసూళ్ల ఆరోపణలు వినిపిస్తున్నాయి !

●ప్రభుత్వ నిబంధనలు అమలు కాకపోవడం పై విమర్శలు :!

●డాక్యుమెంటు రైటర్ల పేరుతో భారీగా వసూళ్లు ?

●సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సిండికేట్ గా మారిన డాక్యుమెంట్ రైటర్లు !

●నిద్ర మత్తులో సంగారెడ్డి జిల్లా సదాశివపేట రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయం ?

●రిజిస్ట్రేషన్ అధికారుల తీరుపై గుప్పు మంటున్న విమర్శలు !

●రిజిస్ట్రేషన్ కోసం వచ్చే అప్లికెంట్స్ పై అదనపు భారం !










దాక్యుమెంట్ రైటర్లు !ప్రజలను నయానో భయానో బెదిరించి తప్పుడు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు ఆ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ?డాక్యుమెంట్ రైటర్ల సిండికేట్ వెనుక ఎవరు ?సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల హవా ఎలా పెరిగింది !రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అక్రమ వసూళ్ల ఆరోపణల నిజ నిజాలు ఏమిటి ?ప్రభుత్వ నిబంధనలు ఎందుకు అమలు కావడం లేదు ? ప్రభుత్వ చలాన్లు ప్రజలపై అదనపు భారం !ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఆలస్యం అలసత్వం !ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కినట్లు

(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం సంగారెడ్డి జిల్లా సదాశివపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం)// మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగా:సంగారెడ్డి జిల్లా సదాశివపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తుల హవా ?అధికారులంటే ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి ?రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రైవేటు డాక్యుమెంట్ రైటర్ల ఇష్టరాజ్యం?ఏమైనా పెద్ద రిజిస్ట్రేషన్లు చేయాలంటే లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నారు అని ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయిఎలాంటి అధికార అనుమతులు లేకుండా




వ్యవహరిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి !రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధిలో అనధికారిక డాక్యుమెంట్ రైటర్ షాపులు వెంటనే తొలగించాలి !అక్రమ వసూళ్లపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు కోరుకుంటున్నారు :ప్రజలకు సులభంగా పారదర్శకంగా రిజిస్ట్రేషన్ సేవలందించాలి !తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు జరుగుతున్న తీరుమారని ప్రభుత్వ అధికారులు వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో

మన ప్రజా ప్రతినిధి

ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

తెలుగు దినపత్రిక


ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :301 మంగళవారం ఆగష్టు 25 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH


# డిగ్రీ ఒక్కటే కాదు... నైపుణ్యమే అసలైన బలం

**- డిగ్రీతో పాటు నైపుణ్యాలకే డిమాండ్**
**- మారుతున్న ఉద్యోగ రంగం**
**- విజయానికి విద్య-స్కిల్స్ సమన్వయం**



ఆగస్టు 24 (మనప్రజాప్రతినిధి): ఉన్నత విద్య అనేది ప్రతి యువకుడి జీవితంలో కీలకమైన దశ. ఒకప్పుడు మంచి ఉద్యోగం పొందాలంటే డిగ్రీ లేదా పీజీ అర్హతలు ఉంటే సరిపోతుందని భావించేవారు. విద్యాసంస్థల నుంచి పట్టాలు పొందడం ఉద్యోగ జీవితానికి ప్రవేశ పత్రంలా పరిగణించబడేది. కానీ ప్రపంచం వేగంగా మారుతోంది. సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తోంది. పరిశ్రమల అవసరాలు మారుతున్నాయి. ఈ నేపథ్యంలో కేవలం డిగ్రీ ఉంటే సరిపోతుందా? లేక ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలు కూడా ఉండాలా? అనే ప్రశ్న నేటి విద్యా వ్యవస్థ ముందున్న అతిపెద్ద చర్చగా మారింది. సాంప్రదాయ డిగ్రీ విద్యకు ఇప్పటికీ ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. కళాశాలలు, విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు ఒక అంశంపై విస్తృత అవగాహన కల్పిస్తాయి. సిద్ధాంతపరమైన జ్ఞానం, పరిశోధనా దృక్పథం, విశ్లేషణ సామర్థ్యం వంటి

2

# ఐడీఎల్ భూములపై ఈటల ప్రశ్నలు



◆ హానర్ హోమ్స్ వ్యవహారంపై విచారణ కోరుతూ డిమాండ్
◆ భూముల కేటాయింపులపై సమాధానం చెప్పాలన్న వ్యాఖ్యలు
◆ ప్రభుత్వ ఆదాయం పెంచే చర్యలు అవసరమని సూచన
◆ అర్బన్ సీలింగ్ భూముల పరిరక్షణకు పిలుపు

2

# అంజయ్యనగర్‌లో ప్రమాదకర భవనాల తొలగింపు



○ ప్రాణనష్టం నివారణకు ప్రత్యేక చర్యలు
○ నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలపై హైడ్రా దృష్టి
○ క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు
○ సంయుక్తంగా కొనసాగుతున్న తొలగింపు పనులు

2

# బీసీ కులగణనతోనే సామాజిక న్యాయం



■ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి
■ బీసీలంతా ఐక్యంగా పోరాడాలని పిలుపు
■ ఆత్మగౌరవ సమస్యగా కులగణన అంశం
■ ఇందిరాపార్క్ ధర్నాలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

2

# అమరావతి ఛాంపియన్‌షిప్‌కు ఘన శ్రీకారం



❑ మంత్రి అనిత చేతుల మీదుగా పోటీల ప్రారంభం
❑ 26 జిల్లాల నుంచి 9 వేల మంది క్రీడాకారులు
❑ ప్రతిభావంతులను వెలికితీయడమే లక్ష్యం
❑ ఒలింపిక్స్ స్థాయికి క్రీడాకారులను తీర్చిదిద్దే సంకల్పం

తిరుపతి, ఆగస్టు 24 (మనప్రజాప్రతినిధి): తిరుపతిలో అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి అండర్-17, అండర్-23 విభాగాలకు చెందిన 9 వేల మందికి పైగా క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీయడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు, పాఠశాలల స్థాయిలో దాగి ఉన్న ప్రతిభావంతులను గుర్తించి వారికి సరైన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. క్రీడాకారుల సామర్థ్యాలను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అనిత పేర్కొన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక బలాన్ని కూడా క్రీడలు అందిస్తాయని చెప్పారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని ఆమె తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులను గుర్తించి




2

# ముసునూరు విజయగాథగా నిలిచిందిఉప రాష్ట్రపతి



**- అభివృద్ధి, జాతీయవాదం సమతుల్యం చేసిన నాయకత్వం**
**- రైతులే దేశానికి నిజమైన వెన్నెముక**
**- పాప్‌కార్న్ విత్తన ఆవిష్కరణలో ప్రశంసలు**
**- వ్యవసాయ రంగ ప్రాధాన్యంపై ఉపరాష్ట్రపతి వ్యాఖ్యలు**

ఏలూరు, ఆగస్టు 24 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వాన్ని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రశంసించారు. చంద్రబాబు ఒక నిజమైన జాతీయవాది అని, అదే సమయంలో రాష్ట్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిచ్చే నాయకుడని పేర్కొన్నారు. జాతీయవాద భావన రాష్ట్ర ప్రగతికి అడ్డంకిగా మారకుండా సమతుల్యం చేయగల సామర్థ్యం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. ఏలూరు జిల్లా ముసునూరులో నిర్వహించిన

3

# పాక్‌లో టర్కీ విమానాల కలకలం



○ రహస్య రవాణాపై పెరుగుతున్న అనుమానాలు
○ డ్రోన్లు, రక్షణ వ్యవస్థల సరఫరా?
○ చైనా విమానాల కదలికలూ గుర్తింపు
○ వ్యూహాత్మక సమీకరణాలపై ఆసక్తి

ఇస్లామాబాద్, ఆగస్టు 24 (మనప్రజాప్రతినిధి): పాకిస్థాన్, టర్కీ దేశాల మధ్య గత మూడు రోజులుగా జరిగిన సైనిక విమానాల కదలికలు అంతర్జాతీయ స్థాయిలో చర్చకు దారితీశాయి. ఆగస్టు 19 నుంచి 21 వరకు కేవలం 60 గంటల వ్యవధిలో టర్కీకి చెందిన సీ-130 హెర్క్యులస్ సైనిక రవాణా విమానాలు పలుమార్లు పాకిస్థాన్‌లో ల్యాండ్ కావడం భద్రతా విశ్లేషకుల దృష్టిని ఆకర్షించింది. రావల్పిండి సమీపంలోని నూర్ ఖాన్ వైమానిక స్థావరం, కరాచీలోని మస్రూర్ వైమానిక

3

# డిగ్రీ ఒక్కటే కాదు... నైపుణ్యమే అసలైన బలం

మెదటి పేజీ తరువాయి




అంశాలను అభివృద్ధి చేస్తాయి. వైద్యం, న్యాయశాస్త్రం, బోధన, శాస్త్రీయ పరిశోధన వంటి అనేక రంగాల్లో డిగ్రీలు తప్పనిసరి. అందువల్ల డిగ్రీ విద్య విలువ తగ్గిపోయిందని చెప్పడం సరైంది కాదు. అది ఇప్పటికీ విద్యార్థికి బలమైన పునాది అందించే సాధనంగానే కొనసాగుతోంది. అయితే ప్రస్తుత ఉద్యోగ మార్కెట్ కేవలం విద్యార్హతలను మాత్రమే చూడడం లేదు. ఒక అభ్యర్థి సమస్యలను ఎలా పరిష్కరిస్తాడు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎంత సమర్థంగా ఉపయోగించ గలడు, బృందంతో కలిసి పని చేయగలడా, కొత్త పరిస్థితులకు ఎంత త్వరగా అలవాటు పడగలడు వంటి అంశాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. అనేక సంస్థలు ఇప్పుడు మార్కుల కంటే నైపుణ్యాలను ముఖ్యంగా పరిగణిస్తున్నాయి. దీనివల్ల స్కిల్ బేస్డ్ ఎడ్యుకేషన్‌కు డిమాండ్ గణనీయంగా పెరిగింది. నైపుణ్య ఆధారిత విద్య విద్యార్థులను నేరుగా ఉద్యోగ అవసరాలకు అనుసంధానిస్తుంది. కంప్యూటర్ ప్రోగ్రామింగ్, కృత్రిమ మేధస్సు, డిజిటల్ మార్కెటింగ్, గ్రాఫిక్ డిజైన్, డేటా విశ్లేషణ, యంత్రాల నిర్వహణ, సమాచార ప్రసార నైపుణ్యాలు వంటి అనేక రంగాల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తుంది. ఈ కోర్సులు సాధారణంగా ప్రాయోగిక అనుభవానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాయి. ఫలితంగా విద్యార్థులు చదువు పూర్తయ్యే సమయానికే ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలను సంపాదించ గలుగుతున్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం లక్షలాది మంది యువకులు డిగ్రీలు పూర్తి చేస్తున్నారు. కానీ అందరికీ తగిన ఉద్యోగాలు లభించడం లేదు. దీనికి ప్రధాన కారణాల్లో ఒకటి విద్యా వ్యవస్థ మరియు పరిశ్రమల అవసరాల మధ్య ఉన్న అంతరం. చాలామంది విద్యార్థులు సిద్ధాంతపరంగా మంచి ప్రతిభ కనబరిచినా, ఉద్యోగ రంగంలో అవసరమైన ప్రాయోగిక నైపుణ్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి విద్యా విధానంలో మార్పుల అవసరాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది. ఇటీవలి కాలంలో అనేక సంస్థలు నియామకాల సమయంలో డిగ్రీ కంటే నైపుణ్య పరీక్షలకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. కొన్ని రంగాల్లో డిగ్రీ లేకపోయినా అసాధారణ నైపుణ్యాలు ఉన్నవారికి అవకాశాలు లభిస్తున్నాయి. ముఖ్యంగా సమాచార సాంకేతిక రంగం, సృజనాత్మక పరిశ్రమలు, స్వయం ఉపాధి రంగాల్లో ఇది ఎక్కువగా కనిపిస్తోంది. ఇది యువతలో నైపుణ్యాల ప్రాముఖ్యతపై అవగాహనను పెంచుతోంది. అయితే డిగ్రీ మరియు నైపుణ్యాలను పరస్పర ప్రత్యామ్నాయాలుగా చూడడం సరైన విధానం కాదు. రెండింటికీ సమాన ప్రాధాన్యం ఉంది. డిగ్రీ ఒక వ్యక్తికి విజ్ఞాన పునాది అందిస్తే, నైపుణ్యాలు ఆ విజ్ఞానాన్ని కార్యరూపంలోకి తీసుకెళ్లే సామర్థ్యాన్ని కల్పిస్తాయి. పునాది బలంగా ఉండి, దానిపై నైపుణ్యాల భవనం నిర్మించినప్పుడే వ్యక్తి పూర్తి స్థాయి వృత్తి నిపుణుడిగా ఎదగగలడు. విద్యాసంస్థలు కూడా కాలానుగుణంగా మారాల్సిన అవసరం ఉంది. సంప్రదాయ బోధనతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణను అందించాలి. ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులు, ప్రాయోగిక శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు విద్యలో అంతర్భాగంగా మారాలి. విద్యార్థులు కూడా పరీక్షల కోసం మాత్రమే కాకుండా జీవిత నైపుణ్యాల కోసం నేర్చుకునే దృక్పథాన్ని పెంపొందించుకోవాలి. తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యాసంస్థలు, పరిశ్రమలు కలిసి పనిచేస్తేనే విద్య మరియు ఉపాధి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించవచ్చు. యువతలో సృజనాత్మకత, సమస్య పరిష్కార సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు, సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించడం అత్యవసరం. ఇవే భవిష్యత్ ఉద్యోగ మార్కెట్‌లో విజయానికి కీలకంగా మారనున్నాయి. మొత్తంగా చూస్తే ఉద్యోగ అవకాశాల కోసం కేవలం సర్టిఫికెట్ ఒక్కటే సరిపోదు. అలాగే నైపుణ్యాలే చాలు అని కూడా చెప్పలేం. డిగ్రీ అందించే జ్ఞానం, నైపుణ్యాలు అందించే సామర్థ్యం రెండూ కలిసినప్పుడే యువత భవిష్యత్‌ను విజయవంతంగా నిర్మించుకోగలుగుతుంది. అందుకే నేటి విద్యా వ్యవస్థ లక్ష్యం డిగ్రీలను అందించడం మాత్రమే కాకుండా, ఉద్యోగ ప్రపంచంలో నిలదొక్కుకునే నైపుణ్యాలతో కూడిన యువతను తయారు చేయడంగా ఉండాలి.

# ఐడీఎల్ భూములపై ఈటల ప్రశ్నలు

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, ఆగస్టు 24 (మనప్రజాప్రతినిధి): ఐడీఎల్ భూముల వ్యవహారంపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఐడీఎల్ ప్రాంతంలో హానర్ హోమ్స్ పేరుతో నిర్మిస్తున్న అపార్ట్మెంట్లలో ఒక్కో నివాస యూనిట్ భారీ ధరలకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో జరిగిన భూముల కేటాయింపులపై స్పందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ అంశంపై ఎందుకు మౌనం పాటిస్తోందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో భూముల కేటాయింపులపై సమగ్ర విచారణ జరుపుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే హానర్ హోమ్స్ వ్యవహారంపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు కనిపించడం లేదని విమర్శించారు. దీనిపై విచారణ ఎందుకు జరపడం లేదని, అవసరమైతే చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సంబంధిత భూముల కేటాయింపులపై పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడించాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. అక్రమాలు జరిగి ఉంటే భూములను తిరిగి స్వాధీనం చేసుకునే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా జరిగే నిర్ణయాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రానికి భారీ ఆదాయం వచ్చేలా భూముల నిర్వహణలో పారదర్శక విధానాలు అమలు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ భూముల విలువను కాపాడుతూ ప్రజలకు ప్రయోజనం చేకూరే నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ప్రజా ఆస్తుల విషయంలో ఎలాంటి సందేహాలకు తావు లేకుండా వ్యవహరించాలని సూచించారు. అర్బన్ సీలింగ్ పరిధిలోని భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నాలు నిలిపివేయాలని కూడా డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి అని, వాటి పరిరక్షణకు ప్రత్యేక చర్యలు అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భూముల వినియోగంపై నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయనే ఆందోళన వ్యక్తం చేసిన ఈటల రాజేందర్, సాధారణ ప్రజల జీవన పరిస్థితులు పెద్దగా మారకపోతే అభివృద్ధి ఫలితాలు అందరికీ చేరడం లేదని వ్యాఖ్యానించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించాలని, ప్రజా ప్రయోజనాలే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని సూచించారు.

# అంజయ్యనగర్‌లో ప్రమాదకర భవనాల తొలగింపు

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, ఆగస్టు 24 (మనప్రజాప్రతినిధి): శేరిలింగంపల్లి మండలం అంజయ్యనగర్‌లో ప్రమాదకరంగా మారిన భవనాల తొలగింపు పనులు కొనసాగుతు న్నాయని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ఎప్పుడు ఏ భవనం కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొన్నందున ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్‌తో కలిసి సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. అంజయ్యనగర్‌లో ఇటీవల ఏడు అంతస్తుల భవనం కుప్పకూలిన ఘటన అనంతరం పక్కనే ఉన్న మరో భవనం కూడా ప్రమాదకరంగా మారినట్లు అధికారులు గుర్తించారు. దీంతో సీఎంసీ, హైడ్రా సంయుక్త ఆధ్వర్యంలో దెబ్బతిన్న భవనాల తొలగింపు పనులను ప్రారంభించారు. ఆదివారం ప్రారంభమైన ఈ పనులు సోమవారం కూడా కొనసాగాయి. స్థానికుల ఫిర్యాదుల మేరకు పరిసర ప్రాంతాల్లోని మరికొన్ని భవనాలను కూడా అధికారులు పరిశీలించారు. వాటిలో కొన్ని నిర్మాణాలు సైతం ప్రమాదకర స్థితిలో ఉన్నట్లు గుర్తించి తగిన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. వరద కాలువలను కొంత మేర ఆక్రమించి చిన్న స్థలాల్లో భారీ నిర్మాణాలు చేపట్టడం వల్లే భవనాల పటిష్టత దెబ్బతిన్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. సుమారు 50 గజాల స్థలంలో రెండు అంతస్తులకు మాత్రమే అనుమతులు తీసుకుని, ఆ మేరకే పునాదులు, పిల్లర్లు నిర్మించి అనంతరం ఏడు నుంచి ఎనిమిది అంతస్తుల వరకు నిర్మాణాలు చేపట్టడం వల్ల భవనాల భద్రత దెబ్బతిన్నదని వివరించారు. అనుమతులు లేకుండా, నిర్మాణ నిబంధనలను ఉల్లంఘించి నిర్మించిన భవనాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. అయితే ప్రమాదకర భవనాలను తొలగించే సమయంలో పక్కనే ఉన్న అపార్టుమెంట్లు, ఇతర నిర్మాణాలకు ఎలాంటి నష్టం కలగకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. సాంకేతిక నిపుణుల సూచనల మేరకు పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. భవనాల తొలగింపు ప్రక్రియలో భద్రతా ప్రమాణాలు పాటించడం వల్ల కొంత జాప్యం జరుగుతోందని అధికారులు తెలిపారు. ముందస్తుగా పరిసర ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు పేర్కొన్నారు. ప్రమాదం ముప్పు పూర్తిగా తొలగే వరకు పర్యవేక్షణ కొనసాగుతుందని, ప్రజలు అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బీసీ కులగణనతోనే సామాజిక న్యాయం

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, ఆగస్టు 24 (మనప్రజాప్రతినిధి): బీసీల కులగణన చేపట్టినప్పుడే వెనుకబడిన వర్గాలకు నిజమైన న్యాయం జరుగుతుందని పలువురు నేతలు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదన చారి, బీసీ ఇంటలెక్టువల్స్ ఫోరమ్ కన్వీనర్ చిరంజీవులు, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, గుజ్జ కృష్ణ, కోల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ దేశంలోని కోట్లాది బీసీల ఆత్మగౌరవానికి కులగణన అంశం ముడిపడి ఉందన్నారు. సమాజంలో బీసీల వాస్తవ జనాభా, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన సమాచారం వెలుగులోకి రావాలంటే సమగ్ర కులగణన అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అంశంపై ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. చరిత్రలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, పండుగ సాయన్న, చాకలి ఐలమ్మ, కొమరం భీమ్ వంటి మహనీయులు సామాజిక హక్కుల కోసం పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆలోచనల ద్వారా వెనుకబడిన వర్గాల చరిత్ర, వారి సమస్యలను సమాజం తెలుసుకుందని పేర్కొన్నారు. బీసీల ఐక్యత ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. కులాల పేరుతో సమాజాన్ని విభజించి కొన్ని వర్గాలను అధికారానికి దూరంగా ఉంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఇలాంటి పరిస్థితులు కొనసాగకుండా బీసీలంతా ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా వెనుకబడిన వర్గాల హక్కుల కోసం అందరూ ఒకే వేదికపైకి రావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే బీసీ కుటుంబాల వివరాలను కూడా పూర్తిస్థాయిలో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ రాష్ట్రాల్లో ఒకే వర్గానికి భిన్న పేర్లు ఉండటం వల్ల గణనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. అయినప్పటికీ సమగ్ర కులగణన నిర్వహించి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు రాజ్యాధికారంలో వాటా, చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించే వారికే తమ మద్దతు ఉంటుందని నేతలు స్పష్టం చేశారు. సాయుధ పోరాటం, తెలంగాణ ఉద్యమం సహా పలు సామాజిక ఉద్యమాల్లో బీసీలు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. యువత చైతన్యవంతమై రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమాల్లో పాల్గొనాలని, బీసీ హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు

# అమరావతి ఛాంపియన్‌షిప్‌కు ఘన శ్రీకారం

మెదటి పేజీ తరువాయి



వారికి శిక్షణ, సదుపాయాలు, పోటీల్లో పాల్గొనే అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు. క్రీడా రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారుల్లో కనీసం 20 శాతం మంది భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షిస్తున్నట్లు అనిత పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి పోటీలు యువ క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునే వేదికగా నిలవనున్నాయి. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వేలాది మంది క్రీడాకారులు వివిధ క్రీడాంశాల్లో పోటీపడనుండగా, ఈ పోటీలు భవిష్యత్తు ఛాంపియన్లను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి

# ముసునూరు విజయగాథగా నిలిచింది ఉప రాష్ట్రపతి




నాన్-జీఎంఓ హై ఎక్స్‌పాన్షన్ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తన ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపరాష్ట్రపతి ఈ వ్యాఖ్యలు చేశారు. ముసునూరు గ్రామాన్ని వ్యవసాయ రంగంలో ఆదర్శంగా తీర్చిదిద్దినందుకు ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణాభివృద్ధి, రైతుల సంక్షేమం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ప్రోత్సాహంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ముసునూరు విజయగాథ దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం తనకు వ్యక్తిగతంగా ఎంతో ప్రత్యేకమైందని ఉపరాష్ట్రపతి తెలిపారు. రెండు నెలల క్రితం ఒక తమిళ దినపత్రికలో పారిశ్రామికవేత్త ఎస్పీబీ పట్టాభి రామారావు మొక్కజొన్న పరిశ్రమలో సాధించిన విజయాల గురించి చదివినట్లు చెప్పారు. ఒకే వ్యవసాయ ఉత్పత్తిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఆయన ప్రయాణం తనను ఆకట్టుకుందని, వెంటనే అభినందనల లేఖ పంపినట్లు వివరించారు. అనంతరం పట్టాభి రామారావు తనను కలిసి పాప్‌కార్న్ బహుకరించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ తర్వాత ఉపరాష్ట్రపతి భవన్‌లో జరిగిన సమావేశంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో పాటు ఇతరులకు కూడా ఆ పాప్‌కార్న్ అందించినట్లు తెలిపారు. భారత రైతుల సామర్థ్యాన్ని, వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యతను ప్రపంచానికి చాటిచెప్పే ఉదాహరణగా ఈ సంఘటనను ప్రస్తావించినట్లు చెప్పారు. రైతు సంకల్పం, సాంకేతికత, పరిశ్రమ కలిస్తే ప్రపంచ మార్కెట్లను సైతం ఆకర్షించగలమని పేర్కొన్నారు.రైతులే దేశానికి వెన్నెముక అని ఉపరాష్ట్రపతి పునరుద్ఘాటించారు. దేశ ఆర్థికాభివృద్ధి, సంస్కృతి, సంప్రదాయాలు అన్నీ వ్యవసాయంతో ముడిపడి ఉన్నాయని వివరించారు. సంక్రాంతి, పొంగల్, లోహ్రీ, బిహు వంటి పంటల పండుగలు దేశ వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తూనే వ్యవసాయం భారతదేశాన్ని ఏకం చేస్తోందని చెప్పారు. స్థూల విలువ జోడింపులో వ్యవసాయం, అనుబంధ రంగాల వాటా ఇప్పటికీ అత్యంత కీలకమని గుర్తుచేశారు. కార్యక్రమంలో గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, కోర్టెవా పాప్‌కార్నికా సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి కలిసి కొత్త పాప్‌కార్న్ వంగడాన్ని ఆవిష్కరించి, వ్యవసాయ రంగంలో విశేష కృషి చేసిన పలువురు రైతులను సత్కరించారు.

# పాక్‌లో టర్కీ విమానాల కలకలం




స్థావరాలకు ఈ విమానాలు వరుసగా చేరుకున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. సాధారణంగా ఇలాంటి రవాణా కార్యకలాపాలు పరిమితంగా ఉండగా, తక్కువ సమయంలో ఇంత పెద్ద సంఖ్యలో విమానాలు రావడం అసాధారణ పరిణామంగా భావిస్తున్నారు. ఈ విమానాల ద్వారా పాకిస్థాన్‌కు భారీ స్థాయిలో డ్రోన్లు, వాటికి సంబంధించిన సాంకేతిక పరికరాలు సరఫరా చేసి ఉండవచ్చని పలు అంతర్జాతీయ నిఘా నివేదికలు పేర్కొంటున్నాయి. అలాగే గగనతల రక్షణకు ఉపయోగించే హెచ్‌క్యూ శ్రేణి వ్యవస్థలను కూడా తరలించి ఉండే అవకాశాలు ఉన్నాయని సమాచారం వెలువడుతోంది. అయితే ఈ సరఫరాలకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ధృవీకరణ బయటకు రాలేదు. అయినప్పటికీ వరుస విమానాల రాకపోకలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. ఈ పరిణామాల మధ్య టర్కీ వైమానిక దళానికి చెందిన ఏ-400ఎం రవాణా విమానం కూడా పాకిస్థాన్‌లోని మురిద్ స్థావరంలో కనిపించినట్లు భద్రతా వర్గాలు వెల్లడించాయి. టీయూఏఎఫ్-526 కాల్‌సైన్‌తో ప్రయాణించిన ఈ విమానం ప్రత్యేక రవాణా కార్యకలాపాల్లో భాగంగా ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. టర్కీ నుంచి వచ్చిన వివిధ రకాల సైనిక విమానాల కదలికలు పాకిస్థాన్‌తో ఆ దేశం కొనసాగిస్తున్న రక్షణ సహకారం మరింత విస్తరించిందనే సంకేతాలను ఇస్తున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఆసక్తికరంగా టర్కీ విమానాలు కార్యకలాపాలు నిర్వహించిన అదే సమయంలో చైనా సైనిక రవాణా విమానాలు కూడా ఆ వైమానిక స్థావరాల్లో సంచరించినట్లు సమాచారం. దీంతో టర్కీ, పాకిస్థాన్, చైనా దేశాల మధ్య వ్యూహాత్మక సమన్వయం పెరుగుతోందా అనే చర్చలు మొదలయ్యాయి. ఆసియా ప్రాంత భద్రతా సమీకరణాల్లో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ఈ కదలికలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గతంలో టర్కీ తయారీ బైరక్తార్ డ్రోన్లను పాకిస్థాన్ కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య రక్షణ రంగంలో ఇప్పటికే బలమైన సంబంధాలు కొనసాగుతున్నాయి. సంయుక్త శిక్షణ కార్యక్రమాలు, సాంకేతిక సహకారం, ఆయుధాల సరఫరా వంటి అంశాల్లో రెండు దేశాలు సన్నిహితంగా పనిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజా విమానాల రాకపోకలు కూడా అదే సహకారంలో భాగమా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఇటీవల పాకిస్థాన్, టర్కీ, సౌదీ అరేబియా దేశాల మధ్య కుదిరిన ఉమ్మడి రక్షణ సహకార ఒప్పందం కూడా ఈ పరిణామాలకు మరింత ప్రాధాన్యం తెచ్చింది. ఈ ఒప్పందం ప్రకారం మూడు దేశాల్లో ఏ ఒక్క దేశంపై దాడి జరిగినా మిగతా దేశాలపై దాడి జరిగినట్లుగానే పరిగణిస్తారు. అయితే తాజా విమానాల్లో ఏమి తరలించారనే అంశంపై టర్కీ గానీ, పాకిస్థాన్ గానీ అధికారిక ప్రకటన చేయకపోవడంతో ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ప్రాంతీయ భద్రతా పరిస్థితులు, వ్యూహాత్మక సమీకరణాలు మారుతున్న తరుణంలో ఈ పరిణామాలను ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.

# •ఆకునూరు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణ

## ఆకునూరు సర్పంచ్ కొమ్ము రవి




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.ప్రతి నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డులు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్మురవి అన్నారు.సోమవారం చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామపంచాయతీ వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నిరుపేద కుటుంబానికి నిరంతర ప్రక్రియ చేపట్టి రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని తెలిపారు. గత ఏ ప్రభుత్వాలు పనిచేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వంగా లబ్ధిదారులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళల సంక్షేమం కోసం వడ్డీ లేని రుణాలు,ఉచిత బస్ సౌకర్యం,రైతు భరోసా,రైతు బీమా, సన్న రేషన్ బియ్యం, ఇతర అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజా ప్రభుత్వంగా నిలుస్తుందని అన్నారు.లబ్ధిదారులు ఎవరు అధైర్య పడద్దని,ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ కరీమద్దీన్,ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్,జీపీఓ పెరక బాపురాణి,వార్డు సభ్యురాలు అందే లక్ష్మి,సూర అనిత సంపత్,జూపల్లి కార్తీక్ రెడ్డి,మహమ్మద్ హైమద్,భూమని భాస్కర్,స్వర్గం రాజేష్,ఫీల్డ్ అసిస్టెంట్ అనంతపూరి లక్ష్మణ్, గ్రామస్తులు అందే అశోక్,అమరగొండ కొండపోషయ్య,తోట మల్లయ్య,రేసు మల్లేశం,అమరగొండ రాజు,ఎర్రోళ్ల మల్లయ్య,బూర్గుల మల్లయ్య,శిగుళ్ల చంద్రయ్య,కుంభం గోపాల్ రెడ్డి,కడారి శివయ్య,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చేర్యాల మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమం

-ప్రజావాణిలో మూడు అర్జీలు
-ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలి
-చేర్యాల మండల అధికారి ఎంపీడీవో ప్రణయ్




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం చేర్యాల పట్టణంలోని రైతు వేదిక లో నిర్వహించిన ప్రజావాణిలో మూడు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో ప్రణయ్,తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ శాఖ కు సంబంధించిన దరఖాస్తు ఒకటి,అభయ హస్తం సంబంధించిన దరఖాస్తు ఒకటి,ఇరిగేషన్ శాఖ,మిషన్ భగీరథ కు సంబంధించిన దరఖాస్తు ఒకటి,వచ్చినట్లు తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు సత్వర పరిష్కార కొరకు కృషి చేస్తామన్నారు.మండల ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సూరంపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



(మన ప్రజా ప్రతినిధి ఆగస్టు 24): సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని సూరంపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజాప్రతినిధులు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగాధరి సప్న స్వామి, ఉపసర్పంచ్ తాటి సాయి, 6వ వార్డు సభ్యుడు బొల్లం రాజేష్, 7వ వార్డు సభ్యుడు గంగాధరి దుర్గయ్య, 10వ వార్డు సభ్యుడు కేంబసారి మల్లేశం, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు దండు భూపాల్, దోమల సాయిలు, జీపీఓ లక్ష్మి, రేషన్ డీలర్ భూపతిరెడ్డి, జర నరసింహులు తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# రాంసాగర్‌లో ఘనంగా బోనాల పండుగ..




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. కొమురవెల్లి మండలం,రాంసాగర్ గ్రామంలో నిర్వహించిన బోనాల పండుగ సందర్భంగా కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.మహదేవుని శ్రీనివాస్,గ్రామానికి విచ్చేసి బోనాల పండుగ వేడుకల్లో పాల్గొని గ్రామ ప్రజలను ఆప్యాయంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జగన్మాత మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని,గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని,ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ బోనాల పండుగ వేడుకల్లో గ్రామ సర్పంచ్ అక్కెనపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ ఏసిరెడ్డి మల్లా రెడ్డి,వార్డు మెంబర్లు,మాజీ సర్పంచ్ లు,నాయకులు,గ్రామ పెద్దలు,యువకులు,గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు,పాల్గొన్నారు.

## నాగపురి,పెదరాజుపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల ఏకగ్రీవ ఎన్నిక



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. చేర్యాల మున్సిపల్ పట్టణ పరిధి పన్నెండవ వార్డుకు చెందిన మాచర్ల మహేష్ ఇటీవల మరణించినందున వారి కుటుంబాన్ని వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం ఖాజా,వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆ నిరుపేద కుటుంబానికి తనవంతు సహాయంగా యాభై కేజీల బియ్యం మరియు ఐదు కిలోల మంచి నూనె అందివ్వడం జరిగిందని అలాగే ఈ ప్రజా ప్రభుత్వంలో ఏ స్కీమైన ముఖ్యంగా వితంతు పెన్షన్ తొందరగా ఇప్పించే ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.అదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా ఈ నిరుపేద కుటుంబానికి మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు.మహేష్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింగరావు,చేర్యాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం,బుట్టి యాదగిరి,పచ్చిమడ్ల వెంకటయ్య గౌడ్,మాచర్ల వెంకట్,అంబటి అంజయ్య,తుమ్మలపల్లి సంతోష్,మాచర్ల అంజయ్య,బాబు,తదితరులు ఉన్నారు.

## దళిత జర్నలిస్టుల ఫోరం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా కర్రోళ్ల నవజీవన్


DALITA JOURNALIST FORUM
(Regd No. 767/2015)
దళిత జర్నలిస్టుల ఫోరం గౌరవ అధ్యక్షులు
దామోదర రాజనర్సింహా
KASHAPOGU JOHN, Founder & State President | DAVID, State General Secretary | RATNAKUMAR, TS Working President | NAGALLA CHANDRASEKHAR, Joint Secretary | K.JAGATH PRAKASH, Assistant Secretary
Date.24-08-2026
నియామక పత్రం
సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా కర్రోళ్ల నవజీవన్
సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా కర్రోళ్ల నవజీవన్ ను నియమించడం జరిగింది. తేది.24-08-2026 నాడు వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కాశపోగుజాన్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.డెవిడ్ నియామకం చేయడం జరిగింది.
నేటి నుండి దళిత జర్నలిస్టుల ఫోరం సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా దళిత జర్నలిస్టులను ఏకతాటి పైకి తేవడానికి కృషి చేయాలని వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కోరారు.
కాశపోగు జాన్, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు
ఎ.డేవిడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
5th Floor Kubera Towers, Plot No.502, Narayanaguda, Himayathnagar, Hyderabad-29 (TS)



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. సిద్దిపేట జిల్లా దళిత జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడిగా కర్రోళ్ల నవజీవన్‌ను నియమించడం పట్ల ఆయనకు పలువురు జర్నలిస్టులు,దళిత జర్నలిస్టుల ఫోరం సభ్యులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కర్రోళ్ల నవజీవన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సిద్దిపేట జిల్లా దళిత జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడిగా నియమించిన దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ కి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.డేవిడ్ కి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ సిద్దిపేట జిల్లాలోని దళిత జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని,వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు.జర్నలిస్టులకు ఎలాంటి సమస్య వచ్చినా వారి వెంట ఉండి,సమస్యను పరిష్కరించే వరకు ముందుండి పోరాడుతానని కర్రోళ్ల నవజీవన్ పేర్కొన్నారు.దళిత జర్నలిస్టుల ఫోరం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తూ,సిద్దిపేట జిల్లాలో దళిత జర్నలిస్టుల ఫోరంను మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటానని,జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని కర్రోళ్ల నవజీవన్ స్పష్టం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.సిద్ధిపేట జిల్లా,చేర్యాల పట్టణ కేంద్రంలో బచ్చన్నపేట మండలానికి చెందిన మాజీ ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి. కృష్ణంరాజు, కుమారుడు సాయి మనోజ్,సుగంధికల వివాహ రిసెప్షన్ వేడుక సందడిగా జరిగింది.చేర్యాల పట్టణంలోని భద్రకాళి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ఈ వివాహ విందు కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి,ప్రత్యేకంగా హాజరయ్యారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,నూతన వధూవరులైన సాయి మనోజ్, సుగంధికలను ఆశీర్వదించారు.వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో,సంతాన సౌభాగ్యంతో నిండి ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు.కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు,స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులకు అందరూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## జర చూడండి సార్....



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖమ్మం త్రీ టౌన్ గాంధీచౌక్ ఏరియాలో నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం ట్రాఫిక్ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించి నడిరోడ్డులో లారీలను ఆపుతూ సరుకులను దింపుతున్నారు...నిత్యం ఇక్కడ ఇదే పరిస్థితి, ఉదయం నుండి సాయంత్రం వరకు పూర్తిగా ట్రాఫిక్ జామ్ అయ్యి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా కనీసం పట్టించుకోని ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు...గాంధీ చౌక్ ప్రాంతంలో విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా సిక్రెట్ గా చిన్న బుక్కులు ఏర్పాటు చేసుకొని, ఈ ప్రాంతంలో సరుకులు రవాణా దింపే వాహనాల నంబర్స్ ను విడిగా కాగితంపై వ్రాసుకుంటారు. అలా చెయ్యడం వెనుకున్న ఒప్పందాలు ఏంటి ?ఈ విషయం ఆ ఏరియా వైపు వెళుతున్న ప్రతి ఒక్కరికీ కూడా తెలుసు, కాకపోతే అక్కడ ఉన్నది పోలీసులు కాబట్టి వారిని ఎవరు ఏమి అడగలేని పరిస్థితి...ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు వీరికి ఎందుకు వెసులుబాటు కల్పిస్తున్నారు ?ఇలా చేయడం వల్ల పోలీస్ వ్యవస్థ పై ప్రజలకు కూడా పూర్తిగా నమ్మకం పోతుంది.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక సూర్యాపేట జిల్లా:ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు మండల స్థాయి ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి ప్రజావాణి దరఖాస్తులు 68జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్....ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రతి అధికారి తమ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంపై కూడా కలెక్టర్ సమీక్షించారు. మండల స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 25 నుండి జరుగు వనమహోత్సవం సందర్భంగా సంబంధిత జిల్లా అధికారులందరూ సామూహిక వనమహోత్సవంలో పాల్గొని వారికి నిర్దేశించిన టార్గెట్ పూర్తి చేయాలని, జిల్లా, మండల ప్రభుత్వ కార్యాలయాలలో ఆగస్టు 31 కల్లా టీ ఫైబర్ ఇంటర్నెట్ కనెక్షన్ తీసుకోవాలని అధికారులను ఆదేశించారుసోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 43 దరఖాస్తులు, ఇరిగేషన్ 4, మున్సిపాలిటీ 4, డి డబ్ల్యు ఓ 3, మిగిలిన 14 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 68 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఎ పిడి సన్యాసయ్య, సిపిఓ కిషన్, డీఎస్ఓ మోహన్ బాబు, డిపిఓ యాదగిరి, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## పీడీఎస్ బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్న నిందితుడు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం పీడీ యాక్ట్ : పోలీస్ కమిషనర్ పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి అంతర్రాష్ట్రాలకు తరలించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తూ ఆర్థిక లాభాలు ఆర్జిస్తున్న మీర్జా జిలానీ బేగ్ (48) సం,,పై పీడీ యాక్ట్‌ను అమలు చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన మీర్జా జిలానీ బేగ్ (48) సం,, రేషన్ డీలర్లు, వారి ఏజెంట్ల ద్వారా కార్డుదారులకు అందాల్సిన సబ్సిడీ పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుడిపై తల్లాడ పోలీస్ స్టేషన్లలో పీడీఎస్ బియ్యం అక్రమ కొనుగోలుసంబంధించి మొత్తం నాలుగు కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఈ కేసుల్లో భారతీయ న్యాయ సంహిత (బిఎన్ ఎస్), ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ (ఇసిఎ), తెలంగాణ పీడీఎస్ కంట్రోల్ ఆర్డర్స్‌కు సంబంధించిన వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇలాంటి కార్యకలాపాల ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన పేదలకు ఉద్దేశించిన ఆహార భద్రత వ్యవస్థకు తీవ్ర విఘాతం కలుగుతోందని, సమాజానికి అవసరమైన నిత్యావసర వస్తువుల సరఫరా వ్యవస్థను కూడా ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిందితుడిపై గతంలో పలుమార్లు కేసులు నమోదు కావడంతో పాటు,బిఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 35(3) కింద నోటీసులు జారీ చేసినప్పటికీ తన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని, ఈ నేపథ్యంలో పీడీ యాక్ట్ అమలు చేసి వైరా సిఐ వెంకట ప్రసాద్, తల్లాడ ఎస్సై వెంకట కృష్ణ నిందితుడిని అదుపులోకి తీసుకోని హైదరాబాద్‌లోని చంచల్‌గూడ సెంట్రల్ జైలు తరలించడం జరిగింది.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

## వర్షాలకు కూలిన ఇల్లు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 24:చేగుంట మండల పరిధిలోని చందాయపెట్ గ్రామంలో ఆదివారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చాకలి రాములు, పై కప్పు గోడ కూలి, ఇల్లు పూర్తిగా కూలి పోవడంతో బాధిత కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన గురయ్యారు, ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంత ఊపిరిపించుకున్నారు, అయితే ఇల్లుకు కూలిపోవడంతో నివాసం లేక రోడ్డున పడ్డామని బాధితులు ఆవేద వ్యక్తం చేశారు, నిరుపేదములైన తమను ప్రభుత్వం ఆదుకోవాలని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు

## ఆలయ కమిటీ అధ్యక్షుడు సతీష్, సలహాదారు లింగంలకు సన్మానం




మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, ఆగస్టు 24:మెదక్ జిల్లా, చేగుంట మండల కేంద్రంలోని శ్రీ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సంద్రుగు సతీష్, ఆలయ కమిటీ సలహాదారు లింగంలను చేగుంట ప్రెస్ మీడియా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంద్రుగు సతీష్, సలహాదారు లింగంలకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపి, మిఠాయిలు పంచిపెట్టి ఆనందం పంచుకున్నారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల మెరుగుదలకు నూతన కమిటీ నిరంతరం కృషి చేయాలని మీడియా ప్రతినిధులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేగుంట స్థానిక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు కర్రె రవి, మొజామిల్, దేవేందర్, అన్నం మహేష్, కొండి శ్రీనివాస్, అజీముద్దీన్, సబ్బని శ్రావణ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవం కార్యక్రమం




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా: భాగంగా ఈ నెల 25 నుండి సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలి- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈనెల 25 నుండి సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి నాటిన ప్రతి మొక్క బతికేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వనమహోత్సవం పై జిల్లా కలెక్టర్లు,అటవీ ,దేవాదాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని , మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలోని నర్సరీల్లో అందుబాటులో ఉన్న మొక్కలను వార్డులు , గ్రామాల వారీగా నాటేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. ఒక్కొక్క మండలంలో 10 వేల మొక్కలకు తక్కువ కాకుండా నాటించాలని, అన్ని మండలాలలో 150 మందికి తక్కువ కాకుండా లేబర్ మొభలైజేషన్ చేయాలని ఆశ్రమ పాఠశాలలు, ఇన్స్టిట్యూషన్స్, అటవీ ప్రాంతంలో మొక్కలు నాటడంతో పాటు, వాటిని సంరక్షించడం అత్యంత ముఖ్యమని, నాటిన ప్రతి మొక్క బతికేలా అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలనిఅన్నారు.అంతకుముందు రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున మొక్కలు నాటేందుకు ఉన్న అనుకూల పరిస్థితులను సద్వినియోగం చేసుకోవాలని,ఇందులో భాగంగా వనమహోత్సవం కింద ఈనెల 25 నుండి ప్రారంభం కానున్న మాస్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టి సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని, వన మహోత్సవం ద్వారా అటవీ కవరేజీని మరింత పెంచేలా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని, మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను , మహిళా సంఘాలు, మున్సిపల్ చైర్మన్లు తదితరులను కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని చెప్పారు. నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేసి టీజీ ఫారెస్ట్ పోర్టల్‌లో వివరాలను అప్‌లోడ్ చేయాలని , పట్టణ ప్రాంతాల్లో అటవీ విస్తీర్ణం తక్కువగా ఉన్నందున అక్కడ ఎక్కువగా మొక్కలు నాటాలని, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో విస్తృతంగా పచ్చదనం పెంచాలని ,ప్రతి ఇంటికి రెండు మొక్కలు అందించేలా చర్యలు చేపట్టడంతో పాటు, దేవాలయాల్లో ప్రత్యేకమైన మొక్కలు నాటాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కుస్థానిక జిల్లా అటవీ శాఖ అధికారి ధమోదరరెడ్డి, జిల్లా పరిషత్ సి ఇ ఓ శిరీష, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య , సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

# ప్రజావాణిలో ప్రజల అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:అర్జీలను సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు వేంసూరు మండలం లింగపాలెం ఎస్సి కాలనీ వాసులు గ్రామపంచాయతీలో నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది కొత్త ఇల్లు నిర్మాణం చేపట్టుట కొరకు గ్రామ పంచాయతీ రోడ్డు ఇరువైపుల డ్రైనేజీ లను పూడ్చివేశారని, డ్రైన్ లో అక్రమంగా బోరు వేసారని, ఈ పరిస్థితులకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం వైఎస్సార్ నగర్ కాలనీ కు చెందిన కాలనీ వాసులు అంబేద్కర్ విగ్రహం ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమించేందుకు ఆగస్టు 23న అర్ధరాత్రి సేవా లాల్ విగ్రహం పెట్టడం జరిగిందని, గొడవలు అయ్యే అవకాశం ఉన్నదని, ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారువైరా మండలం గన్నవరం గ్రామానికి చెందిన అశోక్ తాను ఆధార్ ఆపరేటర్ సూపర్వైజర్ పరీక్షలో ఉత్తీర్ణుడై ఉన్నానని, తనకు ఆధార్ సేవలు అందించేందుకు వీలుగా అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈడీఎం కు రాస్తూ పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతల కోసం పట్టణ కేంద్రంలో స్పీడ్ బ్రేకులు ఏర్పాటు




మన ప్రజ ప్రతినిధి తెలుగు దీన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 24 :చేగుంట టూ మెదక్ వెళ్ళే రహదారి లో రైల్వే బ్రిడ్జి పనులు ప్రారంభం కావడంతో చేగుంట పట్టణ కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద ప్రజలకు ఇబ్బందులు కలవకుండా ఉండాలనే ఉద్దేశంతో,మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆదేశాల మేరకు చేగుంట ఎస్సై ఆధ్వర్యంలో, ఆర్ అండ్ బి, సిబ్బంది స్పీడ్ బ్రేకులు ఏర్పాటు చేసారు,దీంతో పట్టణ సినియర్ సిటీజన్ లు హర్షం వ్యక్తం చేశారు.

# విజయదుర్గమతకు స్వర్ణ చంపక పుష్పార్చన కార్యక్రమం



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గాసమేత సంతాన మల్లికార్జున క్షేత్రంలో శ్రావణ సోమవారాన్ని పురస్కరించుకుని బంగారు రంగులోని చంపక పుష్పాలతో ప్రత్యేక అర్చన నిర్వహించారు. క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ ఆధ్వర్యంలో తొలుత సంతాన మల్లికార్జున స్వామికి లఘున్యాస పూర్వకంగా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా తెప్పించిన మూడు వందల స్వర్ణవర్ణ శోభిత చంపక పుష్పాలతో అమ్మవారిని అర్చించారు. చంపక, అశోక, పున్నాగ, కదంబ పుష్పాలు అమ్మవారికి ప్రీతిపాత్రమైనవని క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ తెలిపారు. ఉమతో కూడిన వారం కావడం వల్ల శివశక్తులిరువురికీ సోమవారం అర్చన అత్యంత పుణ్యప్రదమన్నారు.వచ్చే ఫిబ్రవరి నెలలో నిర్వహించనున్న అమ్మవారి మహాసామ్రాజ్య పట్టాభిషేకం విజయవంతమయ్యేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థిస్తూ ఈ ప్రత్యేక అర్చన చేశామన్నారు. క్షేత్ర రజతోత్సవాలను పురస్కరించుకొని ఫిబ్రవరి 1,2,3 తేదీలలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నామని ఆయన తెలిపారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

# చేగుంట మండల ప్రజావాణిలో 7 దరఖాస్తుల స్వీకరణ



మన ప్రజ ప్రతినిధి తెలుగు దినపత్రిక మెదక్ జిల్లా చేగుంట, ఆగస్టు 24,:మెదక్ జిల్లా, చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 7 దరఖాస్తులు వచ్చాహి అని ఎంపీడీఓ చిన్న రెడ్డి అన్నారు,. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 5, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 1, పోలీస్ శాఖకు సంబంధించి 1 దరఖాస్తు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ అర్జీలను వెంటనే పరిష్కరించే నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు ఆన్‌లైన్ ప్రజావాణి పోర్టల్ ద్వారా పంపించారు. ప్రతి సోమవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించే ఈ ప్రజావాణిలో అన్ని శాఖల అధికారులు విధిగా హాజరవుతారని, ప్రజలు తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి. చిన్నారెడ్డి, తహసీల్దార్ బి. బాలలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి ఎం. హరిప్రసాద్, ఎంఈవో టి. నీరజ, ఎంపీవో ఎ. ప్రకాష్, హౌసింగ్ ఏఈ ఎండీ రియాజుద్దీన్, మిషన్ భగీరథ ఏఈఈ ఎం. దివ్యశ్రీ, విద్యుత్ శాఖ ఏఈ ఎస్. వంశీకృష్ణ, ఇరిగేషన్ ఏఈఈ సిద్ధార్థ కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్యామల, ఏపీఎంలు ఆర్. దుర్గాప్రసాద్, టి. శ్వేత, ఏఈ పీఆర్ జే. అభినవ్ నాయక్, అటవీ శాఖ అధికారి జే. శ్రీవల్లి, వైద్య శాఖ అధికారి ఎం. సంపతి, పశువైద్య శాఖ అధికారి బి. కావ్య, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు కె. రమేష్, ఎ. స్వాతి, బీసీ వెల్ఫేర్ అధికారి ఎ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు వల్లాల మల్లేశం పార్తివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కొమ్మూరి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ,బచ్చన్నపేట,జనగామ నియోజక వర్గం :జనగామ నియోజకవర్గం. బచ్చన్నపేట మండలం, పెద్దరాంచర్ల గ్రామానికి చెందిన వల్లాల మల్లేశం.సర్పంచ్,(జనగామ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు)గుండెపోటుతో మరణించారు.విషయం తెలుసు కున్న జనగామ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి,వారి నివాసానికి వచ్చి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధార్యాన్ని కల్పించారు.కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకున్ని కోల్పోయిందని,వీరి కుటుంబానికి పార్టీ అన్ని విధాలాగా అండదండలు ఉంటాయని తెలిపారు.ఆయన వెంట జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి,అడ్వకేట్. జమాల్ షరీఫ్,జిల్లా స్థాయి నాయకులు,మండల స్థాయి నాయకులు,జనగామ పట్టణ నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాల్లో ప్రత్యేక వనమహోత్సవ కార్యక్రమం






మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖవన మహోత్సవంలో నిర్దేశించిన లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలిమొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలిఖమ్మం జిల్లాలో 31.30 లక్షల లక్ష్యానికి గాను 20.90 లక్షల మొక్కలు నాటి 67 శాతం లక్ష్యం పూర్తిఆగస్టు 25న మంగళవారం ఖమ్మం జిల్లాలో ఒకే రోజు లక్ష మొక్కలు నాటేలా కార్యాచరణ రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 25న మంగళవారం భారీ స్థాయిలో మొక్కలు నాటే ప్రత్యేక వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల్లో పచ్చదనం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లను, డిఎఫ్ఓ లను ఆదేశించారు.వన మహోత్సవ కార్యక్రమంపై సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఎఫ్ఓలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూలి ప్రస్తుత సంవత్సరంలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించగా, ఇప్పటి వరకు 9.06 కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు. తక్కువ ప్రగతి సాధించిన జిల్లాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. మేడ్చల్ జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 9 శాతం లక్ష్యం మాత్రమే పూర్తయిందని, హెచ్ఎండీఏ, సూర్యాపేట, 3 గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్లు, సంగారెడ్డి ప్రాంతాల్లో 50 శాతం కంటే తక్కువ లక్ష్యం పూర్తయిందని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో లక్ష్య సాధనకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వేగంగా మొక్కలు నాటాలని ఆదేశించారు.వన మహోత్సవంలో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మంత్రి సూచించారు. మొక్కల మనుగడ శాతం అధికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా మొక్కలు చనిపోతే వెంటనే వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటాలని అన్నారు. ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని, మొక్కల పరిస్థితిపై ప్రతిరోజూ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.ఇటీవల కురుస్తున్న వర్షాలు, రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ అనుకూల వాతావరణాన్ని పూర్తిగా వినియోగించుకొని పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని మంత్రి సూచించారు. సెప్టెంబర్ చివరి నాటికి అన్ని లక్ష్యాలను పూర్తి చేసేలా కలెక్టర్లు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.వన మహోత్సవంలో భాగంగా ఆగస్టు 25న మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో భారీ స్థాయిలో సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి ప్రాంతానికి స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి, ప్రజా ప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, యువత, ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. మంగళవారం నిర్వహించే సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం ద్వారా జిల్లాలో చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమాలపై ప్రజలకు మంచి సందేశం వెళ్లేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను వ్యక్తిగతంగా ఆహ్వానించి కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న భూములను గుర్తించి మొక్కలు నాటాలని, పట్టణ ప్రాంతాల్లో సాధ్యమైన చోట అర్బన్ ఫారెస్ట్రీని ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. దేవాలయ పరిసర ప్రాంతంలో, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో కూడా ప్రణాళికా బద్ధంగా మొక్కలు నాటాలని అన్నారు.బ్లాక్ ప్లాంటేషన్ ప్రాంతాల్లో నీటి సౌకర్యం కల్పించాలని, అవసరమైన మొక్కలను సకాలంలో తరలించాలని, నాణ్యమైన మొక్కలను మాత్రమే నాటాలని మంత్రి ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించి, మీడియాను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు.ఖమ్మం జిల్లాలో 67 శాతం లక్ష్యం పూర్తి జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి ఖమ్మం జిల్లాలో వన మహోత్సవం క్రింద 31.30 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు సుమారు 20.90 లక్షల మొక్కలు నాటి 67 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు.మంత్రి సూచనల మేరకు మంగళవారం జిల్లాలో భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇప్పటికే 2 లక్షలకు పైగా గుంతలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మంగళవారం ఒకే రోజు 1 లక్ష మొక్కలు నాటేలా లక్ష్యంగా పెట్టుకున్నామని, ఖమ్మం నుంచి వ్యవసాయ శాఖ మంత్రి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.మండల, గ్రామ స్థాయిల్లో కూడా ప్రత్యేకంగా మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, పాఠశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ మంగళవారం 1 లక్ష మొక్కలు నాటే లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని ఆదేశించారు. మండలాల వారీగా స్పష్టమైన లక్ష్యాలు కేటాయించి, ముందస్తు ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించాలని డిఎఫ్ఓకు సూచించారు. కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, అన్ని వర్గాల ప్రజలను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ డీఆర్‌డీఓ బి. శిరీష, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐ/ఏటీసీ లో వాక్-ఇన్ అడ్మిషన్లు



మన ప్రజాప్రతినిధి కొండపాక/కుకునూరుపల్లి/ కుకునూరుపల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ ఐటీఐ / ఏటీసీలో వివిధ ట్రేడుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు వాక్-ఇన్ అడ్మిషన్లు 27-08-2026 నుంచి 05-09-2026 వరకు నిర్వహించబడనున్నాయి.ఐటీఐలో ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా ఐటీఐ కార్యాలయానికి హాజరై ప్రవేశం పొందవచ్చు.అభ్యర్థుల సౌకర్యార్థం రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఐటీఐ కార్యాలయంలో ఉచితంగా నిర్వహించబడుతుంది. ప్రవేశ రుసుము రూ.100/- (వర్తించే పన్నులు అదనం) ఉంటుంది.కావున ఆసక్తి కలిగిన అభ్యర్థులు నిర్ణీత తేదీలలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఐటీఐ / ఏటీసీ కుకునూరుపల్లిని సందర్శించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డి. వెంకట్ రమణ అన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం ఎస్పీ కార్యాలయంలో



మన ప్రజాప్రతినిధి:ఫిర్యాదు దారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్. సోమవారం రోజు సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహ ఐపిఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వచ్చిన అర్జీల తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ కి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.

# రైతుల సంక్షేమం కోసం వరుణ యాగం నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి






మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 24:రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయం శివాలయంలోమిర్యాలగూడ రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో నిర్వహించినసహస్ర పట్టాభిషేకం వరుణ యాగం కార్యక్రమంలోమిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సహస్ర పట్టాభిషేకంలో పాల్గొన్నారు అనంతరం రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు కుంటలు జలాశయాలు నిండాలని వ్యవసాయానికి అవసరమైన నీరు సమృద్ధిగా లభించి రైతులు పండించిన పంటలకు మంచి దిగుబడులు రావాలని ప్రత్యేకంగా ప్రార్థించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని రైతుల సంక్షేమంవ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారుప్రకృతి అనుకూలించి సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పొలాలు పచ్చని పంటలతో కళకళలాడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులు సిబ్బందితో ఎస్పీ నరసింహ ఐపీఎస్ ప్రత్యేక సమావేశం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంపోలీస్ సిబ్బంది స్వీయ నియంత్రణ, ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలి:- క్రమశిక్షణతో కూడిన శిక్షణ తీసుకున్నాం, సమాజంలో సాధారణ పౌరులకు ఆదర్శంగా ఉండాలి.బెట్టింగ్ సంస్కృతికి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సిబ్బందికి పిలుపు.సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.సమాజ భద్రత, పౌరుల భద్రతలో పోలీసు సిబ్బంది నిరంతరం కృషి చేస్తూ పోలీసు సేవలు అందించాలి. అప్పులు చేయడం, భద్రత లేని వ్యాపారాలు కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తాయి, పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనం, స్వీయ నియంత్రణ అలవర్చుకోవాలి, ముఖ్యంగా చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ పేర్కొన్నారు. సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు పోలీసు సిబ్బందితో ఎస్పీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సిబ్బందికి పలు కీలకమైన ఆర్థిక పరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు హాజరై సిబ్బందికి క్రమశిక్షణతో కూడిన ఆర్థిక నిర్వహణ అంశాల గురించి సుదీర్ఘంగా వివరించారు. సమావేశంలో ఎస్పీ నరసింహ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. సమాజంలో పోలీస్ యూనిఫాంకు ఎంతో గౌరవం ఉంది. కఠినమైన శిక్షణ పొందిన పోలీసులు ఇతరులతో పోలిస్తే భిన్నంగా, సమాజానికి ఆదర్శంగా నిలవాలి. అధిక లాభాల ఆశతో ఎలాంటి భద్రత లేని పథకాలు, అనాధికారిక సంస్థల్లో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు. బెట్టింగ్‌లు, సోషల్ మీడియా వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. అనవసర విలాసాల కోసం అప్పులు చేసి ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దు. సిబ్బంది ఎల్లప్పుడూ దీర్ఘకాలిక ప్రయోజనాల వైపు, తమ కుటుంబ ఆర్థిక భద్రత వైపు ఆలోచన చేయాలి, పిల్లలను ఉన్నత చదువులు చదివించాలి. నిరంతరం ఒత్తిడితో కూడిన విధుల్లో ఉండే పోలీసులు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. చట్టాన్ని రక్షించాల్సిన పోలీసు సిబ్బంది ఎలాంటి తప్పులు, నేరాలకు పాల్పడకూడదు, సిబ్బందికి వ్యక్తిగత లేదా వృత్తిపరమైన సమస్యలు ఏవైనా ఉంటే నిర్భయంగా ఉన్నతాధికారులకు చెప్పుకుని పరిష్కరించుకోవాలి. ఈ సంక్షేమ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డీఎస్పీ రవి, అడ్మిన్ అధికారి మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నారాయణరాజు, ప్రవీణ్ కుమార్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూర్యాపేట రీజినల్ చీఫ్ మేనేజర్ అరుంధతి, ఫైనాన్సియల్ అసిస్టెంట్ మేనేజర్ రామిరెడ్డి, జిల్లాలోని పలువురు ఎస్సైలు, ఆర్ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా పీఏసీ సమావేశంలో కాంగ్రెస్ నేతలు



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 24:ఉమ్మడి మెదక్ జిల్లా పీఏసీ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ ఆంజనేయులు గౌడ్, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సమావేశంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కూతురు కుమారస్వామి, సర్పంచులు నీల ప్రభాకర్, అన్నబోయిన చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ బలోపేతం, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలు తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

# అల్లాదుర్గం రోడ్డుపై ప్రయాణించాలంటే నరకయాతన ప్రజావాణిలో ఆటో డ్రైవర్ల ఫిర్యాదు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఆగస్టు 24/అల్లాదుర్గం:అల్లాదుర్గం గ్రామానికి వెళ్లే రోడ్డుపై ప్రయాణించాలంటే నరకయాతన తప్పడం లేదని మండల ఆటో యూనియన్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన అల్లాదుర్గం గ్రామానికి నిత్యం వందలాది మంది ప్రయాణికులు వెళ్తుంటారని, అల్లాదుర్గం కమాన్ నుండి బస్టాండ్ వరకు బీటీ రోడ్డు పెద్దపెద్ద గుంతలతో శిథిలావస్థకు చేరుకుందని ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.. ఈ గ్రామంలో ప్రసిద్ధ దేవాలయాలు ఎల్లమ్మ, బేతాళ, వీరభద్ర స్వామి దేవాలయాలకు నిత్యం వందలాది మంది భక్తులు ఈ రోడ్డు వెంబడి వస్తుంటారని వెంటనే రోడ్డు బాగు చేయించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు నాగరాజు, భూమేష్, విటల్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# పెన్ను పట్టాల్సిన చేతులు గరిట పట్టి చపాతీలు చేయిస్తున్న గురుకుల మోడల్ స్కూల్ యాజమాన్యం






మన ప్రజాప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 24:మిర్యాలగూడలో గురుకుల మోడల్ పాఠశాలల్లో విద్యార్థులతో పనులు చేయిస్తున్నా ప్రిన్సిపాల్ విద్యార్థులతో చపాతీలు చేయిస్తున్న ఉపాధ్యాయులు చదువులు చెప్పాల్సిన గురువులు విద్యార్థులతో పనులు చేయిస్తు న్నారంటూ విమర్శలు పుస్తకాలు పట్టే చేతులతో చపాతీలు చేస్తున్న విద్యార్థులు గురుకుల పాఠశాలల్లో విద్యార్థులతో పనులు చేయిస్తున్న దృశ్యాలు వైరల్ఉపాధ్యాయుల తీరుపై విద్యార్థి సంఘాల ఆందోళన చెందుతున్నాయి గురుకులాల పర్యవేక్షణ పై అధికారుల సీత కన్ను గురుకుల పాఠశాలల్లో విద్యాబోధనపై అధికారుల పర్యవేక్షణ ఏదంటూ ప్రశ్నలువైరల్ అవుతున్న వీడియోలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని స్థానికుల డిమాండ్

# విద్యార్థుల పట్ల నేను ముందుంటా గ్రామ సర్పంచ్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక పుల్కల్ మండల్ ప్రతినిధి ఆగస్టు 24/సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని సూర్ రెడ్డి ఇటిక్యాల లో గ్రామ సర్పంచ్ మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల విద్యార్థులకు అవసరమైన వసతులను షూ,బెల్టులు గ్రామ సర్పంచ్ విద్యార్థులకు అందజేయడం జరిగింది. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యన భోజనాన్ని గ్రామ సర్పంచ్ పాలకవర్గం చేయడం జరిగింది. మరియు పాఠశాల విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పంచాయతీ సెక్రెటరీవార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 8 దరఖాస్తులు



మన ప్రజాప్రతిని తెలుగు దినపత్రిక అల్లాదుర్గ్ ఆగస్టు 24/అల్లాదుర్గం.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుండి 8 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ సంబంధించి ఒకటి, విద్యుత్ శాఖ 4, ఇందిరమ్మ ఇళ్లకు 1, రోడ్డు బాగు చేయాలని 2, దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు పంపించి సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు కృషి చేస్తామని, ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, ఎంఈఓ లక్ష్మణ్,వ్యవసాయ అధికారి రాజేష్, ఇరిగేషన్ ఏఈ వైష్ణవి, వైద్యాధికారి సారిక, ఏపిఎం రుక్మిణి, తదితరులున్నారు

## జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారి సన జ్ఞాపకార్థం అన్నదానం



ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 24:జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు జరినా యజ్ఞాని దంపతుల కుమార్తే సన సుల్తాన పుట్టినరోజు పురస్కరించుకొని ఆవంతీపురంలోనిసాయిగురుదత్తా వృద్ధాశ్రమంలోని మాతృమూర్తులకూ అన్నదానం చేయడం జరిగింది ఈ సందర్బంగా డా మునిర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చిన్నారి సన యాస్మిన్ జ్ఞాపకార్ధంగా వారి తల్లిదండ్రులు నిరుపేదలకు బట్టలు పంపీణి అన్నదానం చెవిటి మూగ పిల్లల ఆశ్రమం లో పండ్ల పంపీణీ కార్యక్రమం చేపట్టటం అభినందనీయం అన్నారు జనయేత్రీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తాజ్ బాబ మాట్లాడుతూ చిన్నారి సన యాస్మిన్ దురదృష్టవత్తు మనల్ని విడిచి వేళ్ళిన నిరుపేద వృద్దుల ఆకలి తీర్చి వారి ఆశీస్సులు పొందాలని వారి తల్లిదండ్రులు చేసే సేవా కార్యక్రమాల పుణ్యం అమెకూ దక్కాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమం లో పోగుల సందీప్ అమీర్అలి సోహెల్ గోపి మాణిక్యం పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో శాంతి కోటేష్ గౌడ్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ జవహర్ నగర్ డివిజన్ పరిధి లో న్యూ దేవేందర్ నగర్ లో ఘనంగా ఇందిరామ్మా ఇల్లు గృహప్రవేశం చేసిన మాజీ మేయర్ జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు గా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్ళేపల్లి సదానంద్,మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,శంకర్ గౌడ్,వీర భాస్కర్, కొలిపాక సాయికిరణ్,మంద ఆనంద్,గజ్వెల్ శంకర్, వేంకటేష్,శ్రీను,మరియు సినియర్ నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదీ, రూ.5 వేల జరిమానా




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఆగస్టు 24/పకడ్బందీగా దర్యాప్తు.. నిందితుడికి శిక్షఅల్లాదుర్గం మండలం గడి పెద్దాపూర్ వాసుకి జీవిత ఖైదీనిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినంధించిన మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి శ్రీనివాస రావు ఐపీఎస్మద్యం మత్తులో జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదీతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ మెదక్ జిల్లా న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. పుల్కల్ మండలం పోచారం గ్రామానికి చెందిన లక్ష్మణ్ సుమారు 14 ఏళ్ల క్రితం గడిపెద్దాపూర్ గ్రామానికి చెందిన మల్లేశ్వరిని వివాహం చేసుకుని ఇల్లరికం వచ్చాడు. వీరికి అభిలాష్, కార్తీక్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. మద్యానికి బానిసైన లక్ష్మణ్ తరచూ భార్య, కుటుంబ సభ్యులను వేధించడంతో 2023లో అతడిని ఇంటి నుంచి బయటకు పంపించారు.ఈ క్రమంలో 30.09.2025న లక్ష్మణ్ గడిపెద్దాపూర్‌కు వచ్చినట్లు కుటుంబ సభ్యులకు తెలిసింది. అదే రోజు రాత్రి పుట్టి ఆంజనేయులుతో కలిసి మద్యం సేవించాడు. అనంతరం మద్యం మత్తులో ఇద్దరి మధ్య ఘర్షణ జరగడంతో ఆంజనేయులు లక్ష్మణ్‌పై దాడి చేసి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని బయట పడేసి అక్కడి నుంచి పరారయ్యాడు. మృతుడి భార్య మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు అల్లాదుర్గ్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శంకర్ 01.10.2025 న కేసు నమోదు చేశారు. అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి సమగ్ర దర్యాప్తు చేపట్టి సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ బలమైన వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలు, ఇరుపక్షాల వాదనలు పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ నిందితుడు పుట్టి ఆంజనేయులుకు జీవిత ఖైదీ ఖైదీతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో కోర్టు లైజనింగ్ అధికారి ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ హర్షద్ సహకరించారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## దమ్మాయిగూడనాగారం రహదారి దుస్థితిపై ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆగ్రహం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :మేడ్చల్ జిల్లా బీజేపీ నాయకులు,అసెంబ్లీ కంటెస్టెడ్ అభ్యర్థి శ్రీ ఏనుగు సుదర్శన్ రెడ్డి సోమవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను, ముఖ్యంగా అధ్వానంగా మారిన దమ్మాయిగూడనాగారం ప్రధాన రహదారి దుస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రోడ్డు పరిస్థితిని పరిశీలించిన అనంతరం ఏనుగు సుదర్శన్ రెడ్డి వెంటనే (హెచ్ఆర్డిసిఎల్ ) అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రహదారి సమస్య తీవ్రతను వివరించారు. దీనిపై స్పందించిన అధికారులు త్వరలోనే రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ..గత రెండు ప్రభుత్వాలు మారినా దమ్మాయిగూడ పరిధిలో రోడ్లు, డ్రైనేజీలు వంటి కనీస మౌలిక వసతుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి, అధికారులు మేడ్చల్ ప్రాంతంపై ఎందుకు ఇంత చిన్నచూపు చూస్తున్నారని ప్రశ్నించారు.ప్రజల సమస్యలపై ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించకపోతే మల్కాజ్‌గిరి ఎంపీ గారి దృష్టికి తీసుకెళ్లి, ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని మీడియా ముఖంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాలి సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు తోట నరేష్ పటేల్, జనరల్ సెక్రటరీ తడక కృష్ణ, ధర్మేందర్, ముత్తయ్య,గోవర్ధన్ రెడ్డి, చక్రపాణి, అమిత్, బాలయ్య,ఆనంద్ తదితర నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కంకర క్రషర్ మిషన్ తీసివేయాలి
## కలెక్టరేట్లో వినతి పత్రం అందజేత



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఆగస్టు 24/మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ గ్రామ శివారుసర్వే 2014నెంబర్ ఏర్పాటుచేసిన క్రషర్ మిషిని యాజమాన్యంపై మెదక్కలెక్టరేట్లో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన ముస్లాపూర్ తాండ వాసులు జిల్లా అధికారుల ఆదేశాలతో గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టి న అల్లాదుర్గం ఎస్సై శంకర్తండాకు 500 మీటర్ల దూరంలో ఉన్న క్రషర్ మిషన్ పెద్దమొత్తంలో బ్లాస్ట్ చేయడంతో సమీపంలో బోల్డ్ కుంగిపోయి ఇల్లు బీటలు పాడుతున్నాయని తాండవాసులు గ్రామస్తులు ఎస్ఐకి విన్నవించారు. అల్లాదుర్గ్ మండలపరిధిలోని ముస్లాపూర్ తండావాసులు పడుతున్న బాధలు ఇవి కాదా తాండ సమీపంలో 500 మీటర్ల పరిధిలో గల క్రషర్ మిషన్ వల్ల పడుతున్న నరకయాతన పలుసార్లు అధికారులకు క్రషింగ్ మిషన్ పై ఫిర్యాదు ఇచ్చిన పట్టించుకోని అధికారులు ఈరోజు అనగా సోమవారం నాడు మెదక్ జిల్లా కలెక్టరేట్ లో తండావాసు లు అందరూ కలిసి ఈ కంకర క్రషర్ మిషన్ తొలగించాలని కలెక్టరేట్లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కంకర మిషన్ వల్ల తాండాలో నివసిస్తున్న చిన్నపిల్లల వినికిడి మరియు వృద్ధులు ఉలిక్కిపడి లేచి భయభ్రాంతులకు గురి అవుతున్నారు మా వృద్ధులు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు కావున వెంటనే స్పందించి కంకర మిషన్ పై చర్యలు తీసుకొని అక్కడ పంట పొలాలు వేసిన రైతులకు బోరు బావులు బాంబు బ్లాస్టింగ్ వల్ల కొంతమంది రైతుల బోరు బావుల్లో ఉన్న మోటార్లు ఇరుక్కుపోవడం కొన్ని బోరు బావులు కూలిపోవడం తాండాకు సమీపంలో ఉన్న ఇల్లు కూడా పగులు రావడం జరుగుతుంది అలాగే ఇష్టానుసారంగా బాంబు బ్లాస్టింగ్ చేయడం జరుగుతుంది కావున కంకర క్రషర్ మిషన్ ను ఇక్కడి నుంచి తీసివేయలని ఈరోజు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేయడం జరిగింది.









## జి.పద్మావతి పదవి విరమణ ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి






మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:ఉప్పల్ జడ్పీహెచ్ఎస్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా సేవలందించిన శ్రీమతి జి. పద్మావతి పదవీ విరమణ సందర్భంగా సోమవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శ్రీమతి జి.పద్మావతి గారిని ఘనంగా సన్మానించి,ఆమె అందించిన సేవలను అభినందించారు.విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో, పాఠశాల అభివృద్ధిలో ఆమె చేసిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.జెడ్పీహెచ్ఎస్ ఉప్పల్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా,ఉప్పల్ జోనల్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన పద్మావతి విద్యారంగానికి విశేష సేవలందించారని తెలిపారు.అలాగే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం ఆమె సేవలకు గుర్తింపుగా నిలిచిందన్నారు.పదవీ విరమణ అనంతరం ఆమె ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో గడపాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. అశోక్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు హాజరై పద్మావతి గారికి శుభాకాంక్షలు తెలిపారు.

## పాక్‌లో టర్కీ విమానాల కలకలం

ఇస్లామాబాద్, ఆగస్టు 24 (మనప్రజాప్రతినిధి): పాకిస్థాన్, టర్కీ దేశాల మధ్య గత మూడు రోజులుగా జరిగిన సైనిక విమానాల కదలికలు అంతర్జాతీయ స్థాయిలో చర్చకు దారితీశాయి. ఆగస్టు 19 నుంచి 21 వరకు కేవలం 60 గంటల వ్యవధిలో టర్కీకి చెందిన సీ-130 హెర్క్యులస్ సైనిక రవాణా విమానాలు పలుమార్లు పాకిస్థాన్‌లో ల్యాండ్ కావడం భద్రతా విశ్లేషకుల దృష్టిని ఆకర్షించింది. రావల్పిండి సమీపంలోని నూర్ ఖాన్ వైమానిక స్థావరం, కరాచీలోని మస్రూర్ వైమానిక స్థావరాలకు ఈ విమానాలు వరుసగా చేరుకున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. సాధారణంగా ఇలాంటి రవాణా కార్యకలాపాలు పరిమితంగా ఉండగా, తక్కువ సమయంలో ఇంత పెద్ద సంఖ్యలో విమానాలు రావడం అసాధారణ పరిణామంగా భావిస్తున్నారు.ఈ విమానాల ద్వారా పాకిస్థాన్‌కు భారీ స్థాయిలో డ్రోన్లు, వాటికి సంబంధించిన సాంకేతిక పరికరాలు సరఫరా చేసి ఉండవచ్చని పలు అంతర్జాతీయ నిఘా నివేదికలు పేర్కొంటున్నాయి. అలాగే గగనతల రక్షణకు ఉపయోగించే హెచ్‌క్యూ శ్రేణి వ్యవస్థలను కూడా తరలించి ఉండే అవకాశాలు ఉన్నాయని సమాచారం వెలువడుతోంది. అయితే ఈ సరఫరాలకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ధృవీకరణ బయటకు రాలేదు. అయినప్పటికీ వరుస విమానాల రాకపోకలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. ఈ పరిణామాల మధ్య టర్కీ వైమానిక దళానికి చెందిన ఏ-400ఎం రవాణా విమానం కూడా పాకిస్థాన్‌లోని మురిద్ స్థావరంలో కనిపించినట్లు భద్రతా వర్గాలు వెల్లడించాయి. టీయూఏఎఫ్-526 కాల్‌సైన్‌తో ప్రయాణించిన ఈ విమానం ప్రత్యేక రవాణా కార్యకలాపాల్లో భాగంగా ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. టర్కీ నుంచి వచ్చిన వివిధ రకాల సైనిక విమానాల కదలికలు పాకిస్థాన్‌తో ఆ దేశం కొనసాగిస్తున్న రక్షణ సహకారం మరింత విస్తరించిందనే సంకేతాలను ఇస్తున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఆసక్తికరంగా టర్కీ విమానాలు కార్యకలాపాలు నిర్వహించిన అదే సమయంలో చైనా సైనిక రవాణా విమానాలు కూడా ఆ వైమానిక స్థావరాల్లో సంచరించినట్లు సమాచారం. దీంతో టర్కీ, పాకిస్థాన్,